

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 02-08-2026 | సంపుటి - 31 | సంచిక - 69 | రూ : 4 | పేజీలు: 8


## నేడు లష్కర్ బోనాల జాతర..



హైదరాబాద్ : రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి లష్కర్ బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సుందరంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## తెలంగాణలో రెండు రోజులపాటు మోస్తరు వర్షాలు

2లో

# ఎస్సారెస్పీలో పూడిక తొలగింపు చర్యలు

- నీటి విడుదలపై నాలుగు రోజుల్లో భేటీ
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్‌లతో కలిసి ప్రాజెక్టుల సందర్శన



2లో

# చెరువుల పునరుజ్జీవం.. నగరం కొత్త రూపం



- భావి తరాలకు జీవం నిండిన భవిష్యత్తును అందిస్తున్న హైడ్రా
- ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఉప్పల్ నల్లచెరువుకు కొత్తరూపు ఇచ్చినందుకు రంగనాథ్‌కి అభినందన 2లో



## ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ రన్‌వే: మోదీ

- ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని




- చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ

2లో

## నీట్ యూజీ 2026 ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం



- నీట్ యూజీ 2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్టీఏ
- సెప్టెంబర్ 8 నుంచి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల తరగతులు
- సెలవుల్లోనూ పనిచేయాలని మెడికల్ కాలేజీలకు ఆదేశాలు

నీట్ యూజీ 2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శనివారం ప్రకటించింది. దీని ప్రకారం, ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీకి ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల విద్యా సంవత్సరం (అకడమిక్ సెషన్) సెప్టెంబర్ 8 నుంచి మొదలవుతుందని స్పష్టం చేసింది. తొలి రౌండ్‌లో ఆల్ ఇండియా కోటా, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీల కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17 తరువాయి 2లో

## మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది



- వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం భారత సంస్కృతిలో భాగమన్న సీజేఐ సూర్యకాంత్
- జైపూర్‌లో జరిగిన కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సులో కీలక ప్రసంగం
- వేదాలు, రామాయణ, మహాభారతాల్లోనే మధ్యవర్తిత్వ సూత్రాలున్నాయని వెల్లడి
- కౌటిల్యుడి అర్థశాస్త్రంలోని 'సామ' విధానాన్నే ఆధునిక మధ్యవర్తిత్వానికి మూలంగా పేర్కొన్న సీజేఐ
- చట్టం రాకముందే ఈ విధానం మన రక్తంలో ఇమిడిపోయిందని వ్యాఖ్య

2లో

## అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం



- పుణేలో తిలక్ 106వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారం అందజేత
- కార్యక్రమంలో పాల్గొన్న ఫడ్నవిస్, ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్
- జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతి



## శభాష్ లోకేశ్.. భుజం తట్టిన ప్రధాని మోదీ

- మంత్రి నారా లోకేశ్‌ను ప్రశంసించిన ప్రధాని మోదీ
- భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం తర్వాత ఘటన
- "శభాష్, బాగా పనిచేస్తున్నావు" అంటూ భుజం తట్టిన ప్రధాని
- ఇదే స్ఫూర్తితో పనిచేయాలని లోకేశ్‌కు సూచన
- గతంలోనూ లోకేశ్ కృషిని మెచ్చుకున్న మోదీ 2లో

# చెరువుల పునరుజ్జీవం.. నగరం కొత్త రూపం



హైదరాబాద్: ''చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటమే కాదు... భావితరాల భవిష్యత్తును భద్రపరచడం. ప్రతి చెరువును కాపాడుతూ, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించుకుంటూ ముందుకు సాగుదాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇటీవలి వానలకు హైదరాబాద్‌లోని ఉప్పల్ బోడుప్పల్ మధ్యనున్న నల్లచెరువు పూర్తిస్థాయిలో నిండింది. కాలుష్య జలాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కనిపించే చెరువును హైడ్రా అధికారులు ఆక్రమణల నుంచి విడిపించారు. దాదాపు 10 ఎకరాల్లోని నిర్మాణాలను తొలగించి, విస్తీర్ణాన్ని 70 ఎకరాలకు పెంచారు. పూడిక తొలగించి, చుట్టూ కట్ట నిర్మించారు. చెరువులోకి వరద నీరు చేరే చోట ఇన్‌లెట్‌తోపాటు రెండు స్థాయుల్లో మురుగునీటిని సహజసిద్ధంగా వడపోసే కుంటలను నిర్మించారు. ఫలితంగా... నల్లచెరువు జలకళను సంతరించుకుంది. హైడ్రా అధికారులు అలుగును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. దాదాపు రూ.20 కోట్లు వెచ్చించామని, త్వరలోనే సుందరీకరణ పనులను పూర్తి చేస్తామంటూ వారు చెరువు ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేయగా... సీఎం వాటిపై స్పందించారు. ''చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిని బాగు చేస్తూ.. చెరువులకు జీవం పోస్తూ.. భావితరాలకు జీవం నిండిన భవిష్యత్తును హైడ్రా అందిస్తోంది. ఉప్పల్ నల్లచెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి నా అభినందనలు. ప్రతి చెరువును కాపాడుతూ... ప్రతి అంగుళం ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతాం'' అని ఆ పోస్ట్‌లో సీఎం వివరించారు.

*** వాకింగ్ ట్రాక్.. సైకిల్ ట్రాక్.. ఓపెన్ జిమ్ రాబోతున్నాయ్**

మొన్నటి వరకు ఉప్పల్ నల్లచెరువు అంటే కలుషిత నీరు, దుర్గంధానికి ఆలవాలంగా ఉండేది. ఇప్పుడు వాన నీటితో కళకళలాడుతోంది. ఆ స్థాయిలో తటాకం రూపురేఖలు మారిపోయాయి. మొదటి దశలో హైడ్రా చేపట్టిన ఆరు చెరువుల పునరుజ్జీవ కార్యక్రమంలో ఈ చెరువు ఒకటి. ఏడాదిన్నర కిందట ఆక్రమణలను కూల్చి, చెరువు మొత్తం విస్తీర్ణంలో 10 అడుగుల లోతున పూడిక తొలగించారు. మరో పాతికేళ్లు చెరువులో పూడికను తీసే అవసరం తలెత్తదని హైడ్రా చెబుతోంది. నీటి నిల్వ సామర్థ్యం మూడు రెట్లు పెరిగినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. చుట్టూ 100 అడుగుల వెడల్పుతో కట్ట నిర్మాణమైంది. దానిపై వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్, పూల మొక్కలు, విద్యుద్దీపాలు, ఓపెన్ జిమ్, పిల్లల పార్కు, ఇతరత్రా సౌకర్యాలు రాబోతున్నాయి. సందర్శకులు చుట్టూ తిరగడం కోసం.. అలుగు వద్ద వంతెన నిర్మాణమైంది. బోటింగ్ సదుపాయాన్ని కల్పించేందుకు చెరువు మధ్యలో ఓ దీవి ఏర్పాటుచేసింది. చెరువులంటే నీటి నిల్వకే కాదని, ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదాన్ని అందించే వనరులుగా తీర్చిదిద్దుతున్నామని హైడ్రా వివరించింది.

# అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం

దేశ భద్రత, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లలో తిరుగులేని సేవలు అందించిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను 'లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డు' వరించింది. మహారాష్ట్రలోని పుణేలో ఈరోజు బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అజిత్ దోవల్‌కు అందజేశారు. ఈ వేడుకలో లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రోహిత్ తిలక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు ఏక్‌నాథ్ షిండే, సునేత్ర పవార్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు కింద ఒక జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేశారు. దేశ భద్రత, దౌత్యం, ఇంటెలిజెన్స్ రంగాలలో సుదీర్ఘ అనుభవం ఉన్న అజిత్ దోవల్ (81) భారత రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. 'ఆపరేషన్ బ్లాక్ థండర్', డోక్లామ్ వివాదంలో వ్యూహాత్మక దౌత్య చర్చలు, బాలాకోట్ వైమానిక దాడుల రూపకల్పనలో ఆయన పాత్ర అత్యంత ప్రశంసనీయం. 1968 కేరళ కేడర్‌కు చెందిన ఈ మాజీ ఐపీఎస్ అధికారి, మూడు దశాబ్దాలకు పైగా భారత ఇంటెలిజెన్స్‌లో పనిచేసి, ఆ తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌గా సేవలు అందించారు. మిజోరం, సిక్కిం, పంజాబ్, జమ్మూకశ్మీర్ వంటి తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలతో పాటు ఇస్లామాబాద్, లండన్‌లలో భారత దౌత్య కార్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తమ రంగాల్లో సేవలు అందిస్తూ భారత్‌ను అత్యున్నత స్థాయిలో నిలిపిన ప్రముఖులకు ప్రతి ఏటా ఈ

# ఎస్సారెస్పీలో పూడిక తొలగింపు చర్యలు

శ్రీరామసాగర్ : శ్రీరామసాగర్ (ఎస్సారెస్పీ)లో పూడిక పెరిగిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని, పూడిక తొలగింపుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ ప్రాజెక్టులో 27 టీఎంసీల వరకు నీటి నిల్వ చేరుకుందని, ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అంశంపై మరో నాలుగు రోజుల్లో సమావేశం నిర్వహిస్తామన్నారు. కడెం ప్రాజెక్టులో పూడిక పెరిగిందని.. పూడికతీతకు టెండరు ప్రక్రియ పూర్తయినా పనులు చేపట్టకపోవడాన్ని ప్రస్తావిస్తూ.. తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు మంత్రి సూచించారు. సహచర మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ వెంక□స్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలతో కలిసి ఉత్తమ్ శనివారం నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామసాగర్, నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులను సందర్శించారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా సందర్శించి.. నీటి విడుదల సందర్భంగా గోదారమ్మకు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్, శ్రీధర్‌బాబు విలేకర్లతో మాట్లాడారు. ''భారాస హయాంలో నిర్మించిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మూడేళ్లకే దెబ్బతిన్నాయి. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ).. ఈ మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని లిఖితపూర్వకంగా సూచించింది. ఇటీవల జరిగిన సాంకేతిక కమిటీ సమావేశంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్‌డీఎస్‌ఏ అధికారులు, నిపుణులు మూడు బ్యారేజీల పునాదుల నాణ్యతపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వారి సూచనల మేరకు శాస్త్రీయంగా, సాంకేతికంగా సమగ్ర పరిశీలన చేసిన తర్వాతే బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ, అంతకన్నా ముందే కట్టిన కడెం, 2005లో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా నిలదొక్కుకుని ఉన్నాయో చూడండి. భారాస హయాంలో వేల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో మెజారిటీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయి. అప్పటి ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో ఎల్లంపల్లి అంతర్భాగంగా ఉండేది. ఇక్కడి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదు. భారాస హయాంలో పదేళ్లపాటు నీటిపారుదల రంగంలో నిధుల దోపిడీ జరిగింది. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఉపయోగపడేలా పనులు చేయిస్తున్నాం. గోదావరి నదీ పరీవాహకంలో వరద పరిస్థితిని, నీటిలభ్యతను పరిశీలించి మున్ముందు సాగు, తాగు నీటికి ఎలా ఉపయోగించుకోవచ్చో ప్రణాళిక రూపొందించుకునేందుకే ప్రాజెక్టులను సందర్శిస్తున్నాం'' అని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్‌కుమార్, వెడ్మ బొజ్జు, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ 2026
## ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

వరకు జరుగుతుంది. ఈ రౌండ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 22వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 23న వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. ఇక రాష్ట్రాల కోటా మొదటి రౌండ్ కౌన్సెలింగ్ ఆగస్టు 13 నుంచి 22 వరకు నిర్వహిస్తారు. రెండో రౌండ్ కౌన్సిలింగ్ విషయానికి వస్తే, ఆల్ ఇండియా కోటా ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్రాల కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుంది. నిర్దేశిత షెడ్యూల్‌ను సకాలంలో పూర్తి చేసేలా శని, ఆదివారాలు మరియు ఇతర సెలవు దినాల్లోనూ పనిచేయాలని అన్ని మెడికల్ కాలేజీలను ఎన్‌టీఏ ఆదేశించింది. తదుపరి రౌండ్లు, స్ట్రే వేకెన్సీలతో కలిపి అక్టోబర్ 10 నాటికి ప్రవేశాల ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత ప్రభుత్వం 47 మంది ఎన్‌టీఏ అధికారులను విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు చేపట్టింది. అనంతరం నిర్వహించిన రీటెస్ట్ ఫలితాలను జులై 16న ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది.

# ఉత్తరాంధ్ర ప్రగతికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ రన్‌వే: మోదీ

అమరావతి : పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మధ్యవర్తిత్వం
## భారత నాగరికతలోనే ఉంది

వివాదాలను పరస్పర అంగీకారంతో, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం భారతీయ నాగరికతలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. జైపూర్‌లో నిర్వహిస్తున్న కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సు రెండో రోజైన శనివారం ఆయన ప్రసంగించారు. 2023లో మధ్యవర్తిత్వ చట్టం అమల్లోకి రాకముందు నుంచే మన సంస్కృతిలో ఈ విధానం ప్రాచుర్యంలో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో శాసన, న్యాయవ్యవస్థలు ఈ పద్ధతిని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా ఒక నారింజ పండు కోసం వివాదానికి దిగిన ఇద్దరు సోదరీమణుల కథను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఒకరికి పండు గుజ్జు, మరొకరికి తొక్క అవసరమైనప్పటికీ, ఆ విషయం స్పష్టంగా మాట్లాడుకోకపోవడంతో వారు పండును చెరిసగం పంచుకున్నారని, ముందే తమ అవసరాల గురించి చర్చించుకుని ఉంటే ఇద్దరికీ పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేదని వివరించారు. మన ప్రాచీన గ్రంథాలైన వేదాలు, రామాయణం, మహాభారతాల్లోనూ మధ్యవర్తిత్వానికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో పేర్కొన్న సామ, దాన, భేద, దండోపాయం అనే నాలుగు పాలనా పద్ధతుల్లో మొదటిదైన 'సామ' నుంచే ఆధునిక మధ్యవర్తిత్వం ఉద్భవించిందని విశ్లేషించారు. భారతీయ సంప్రదాయంలో వివాద పరిష్కారానికి తొలుత కుటుంబం (కుల), తర్వాత వర్గం (శ్రేణి), ఆపై సభ (పుగ) వద్దకు వెళ్లేవారని, ఇవన్నీ విఫలమైనప్పుడే రాజును ఆశ్రయించేవారని తెలిపారు. అంటే ఏ సమస్యకైనా మొదటి అడుగు ఎప్పుడూ సంప్రదింపులేనని ఆయన వివరించారు. ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక పరిష్కారం కుదర్చడమే తన న్యాయవాద వృత్తిలో అత్యంత సంతృప్తినిచ్చిన అనుభవమని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యవర్తిత్వం అనేది చట్టబద్ధం కావడానికి ముందే భారతీయుల రక్తంలో ప్రవహిస్తోందని, అది మన సంస్కృతిలో విడదీయరాని భాగమని జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగంలో వివరించారు.

# శభాష్ లోకేశ్.. భుజం తట్టిన ప్రధాని మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ పనితీరును ప్రశంసించారు. "శభాష్ లోకేశ్, చాలా బాగా పనిచేస్తున్నావు" అంటూ ఆయన భుజం తట్టి అభినందించారు. ఇదే వేగం, స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని లోకేశ్‌కు సూచించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతున్న ప్రధాని మోదీకి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధాని ఆప్యాయంగా లోకేశ్‌తో మాట్లాడి, ఆయన పనితీరుపై ప్రశంసలు కురిపించారు. గతంలో ఏపీలో ప్రధాని మోదీ పర్యటనలను విజయవంతం చేయడంలో, అలాగే 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా రికార్డు సాధించడంలో లోకేశ్ చూపిన చొరవను ప్రధాని అప్పట్లోనూ మెచ్చుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి లోకేశ్ పనితీరుపై ప్రధాని బహిరంగంగా ప్రశంసలు కురిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణలో రెండు రోజులపాటు మోస్తరు వర్షాలు



హైదరాబాద్ : తెలంగాణలో రాబోయే రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, వికారాబాద్, సిద్దిపేట, జనగామ, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. గంటకు 30 40 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ఐఎండీ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో లేదా చెట్ల కింద నిలబడకూడదని అధికారులు హెచ్చరించారు.

# ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం

''పత్రికలు ప్రజల పక్షాన నిలిచి పాలకుల తప్పుల్ని ఎత్తిచూపుతూ 'ప్రశ్న'ను కొనసాగిస్తేనే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పత్రికాస్వేచ్ఛ మనుగడలో ఉంటాయి. కానీ దాన్ని నియంత్రించేందుకు పాలకులు ఎప్పుడూ తప్పుడు మార్గాలను అన్వేషిస్తూనే ఉంటారు. అలాంటి నిర్బంధాలను తట్టుకొని నిలబడటమే ప్రజాస్వామ్య స్ఫూర్తి. 'నవతెలంగాణ' అక్షరయోధులు అలాంటి స్ఫూర్తివంతులు. వారెప్పుడూ సామాన్యుల పక్షాన అణగారిన వర్గాలకు గొంతుకై నిలుస్తారు'' అని పలు రాజకీయపార్టీల నేతలు వ్యాఖ్యానించారు. 'నవతెలంగాణ' 11వ వార్షికోత్సవ వేడుకలు శనివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చైతన్య స్ఫూర్తితో జరిగాయి. పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ పీ ప్రభాకర్ అధ్యక్షతన 'ప్రజాస్వామ్యంరాజ్యాంగం పత్రికా స్వేచ్ఛ' అంశంపై సదస్సు జరిగింది. పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు జాన్‌వెస్లీ, కూనంనేని సాంబశివరావు, నవతెలంగాణ సంపాదకులు రాంపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టారు. వ్యవస్థల నిర్వీర్యాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ మీడియా పాలకులకు అమ్ముడుపోతే, ప్రత్యామ్నాయ మీడియా ప్రజల్ని ఎలా చైతన్యవంతం చేస్తుందో చెప్తూ ఇటీవల ఢిల్లీలో జరిగిన 'బొద్దింకల దండయాత్ర' రైతాంగ పోరాటాలను ప్రస్తావించారు. భవిష్యత్ రాజకీయాల్ని శాసించేది 'జెన్ జీ'నే అని స్పష్టంచేశారు. కమ్యూనిజం అజరామరం అని కీర్తించారు. భవిష్యత్‌లో అదే దేశానికి దిక్సూచి అని తేల్చిచెప్పారు.

# జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా



జనగామ, ప్రజాస్ఫూర్తి : సూరేపల్లి నందా శనివారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిర్వహించిన గౌరవ వందనాన్ని ఆమె స్వీకరించారు. అనంతరం ఎన్. శ్వేత, సందీప్ కుమార్ ఝా, ప్రతిమ హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ, పోలీసు శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూర్ గ్రామానికి చెందిన. మర్రి నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగినది.. వారి కుటుంబాన్ని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంత రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు 5,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. 3వ వార్డు సభ్యుడు కసిరబోయిన మత్స్యగిరి యాదవ్. వారి కుటుంబానికి 3000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ్ సంఘం మాజీ అధ్యక్షులు ఆవుల స్వామి, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త దామెర అంజయ్య, రేఖ మత్స్యగిరి, గొడ్డేటి మల్లేష్, మర్రి అంజయ్య కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు

జనగామ, ప్రజాస్ఫూర్తి : మహిళా అభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపం చ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ ఏడాది "స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -పనిచేసే వి ధానాలను మరింత బలోపేతం చేయ డం" అనే ఇతివృత్తంతో కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లా లోని అన్ని అం గన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల పరి ధిలో తల్లిపాల ప్రాధాన్యత, ప్రయోజనా ల పై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్, హోమ్ విజిట్లు, క్విజ్‌లు, అపోహల ని వృత్తి, అనుబంధ ఆహారంపై అవగాహ న వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.అధికారుల సూచనల ప్రకారం, శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభిం చి, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్ర మే ఇవ్వాలి. అనంతరం అనుబంధ ఆ హారం ప్రారంభించినప్పటికీ రెండేళ్లు లే దా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాల ను కొనసాగించాలని సూచించారు. జా తీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్. హెచ్.ఎస్ 6) ప్రకారం, తెలంగాణలో పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభిం చిన శిశువుల శాతం 57.1కు పెరగగా, ఆరు నెలలలోపు పూర్తిగా తల్లిపాలు పొందిన శిశువుల 64.8శాతంగా నమోదై జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉందని అధికారులు తెలిపారు. తల్లిపాల ప్రోత్సాహం తల్లి ఒక్కరి బాధ్యత కాదని, కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బం ది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు,ప్రభుత్వ శాఖలు, సమాజం కలిసి భాగస్వాములు కావాలని జిల్లా మహిళా, శిశు సం క్షేమ శాఖ అధికారులు పిలుపు నిచ్చారు.

# ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థి క సాయం అందించాలి

**: జేరిపోతుల కుమార్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలం గాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ ఆటో డ్రైవర్ల జెం డాను ఆవిష్కరించారు. అనంతరం ఆ టో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించి జిల్లా క లెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12వేల ఆర్థిక సాహాయం అందించాలని, ఆటో డ్రైవర్ల సంక్షే మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మ హాలక్ష్మి పథకం ప్రభావంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న డ్రైవర్లను ఆదు కోవాలని కోరారు. అలాగే ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి యాప్ ఆధారిత సేవల పై చర్యలు తీసుకోవాలని, అర్హులైన డ్రై వర్లకు 90 శాతం సబ్సిడీతో ఈవీ ఆటోలు అందించాలని, టీజీఎస్‌ఆర్టీసీ ఈ.వీ ఆటో సేవల్లో స్థానిక ఆటో డ్రైవర్లకు ఉ పాధి అవకాశాలు కల్పించాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో బాల్దే శ్రీశైలం, నల్ల మల్లయ్య, అడ్డూరి శ్రీనివాస్, ఎడ్ల ఎల్లయ్య, నోముల శ్రీను, మంగ శ్రీను,చీ ర కుమార్, బీదాని మల్లేష్, కొల్లూరి భా స్కర్, చుంచు రాజు,ఎండీ సికిందర్,చాట్ల మధు, బండి భాస్కర్‌తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సదరం సేవలు మరింత చేరువ చేస్తాం : కలెక్టర్ కె. హరిత




కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: జిల్లాలోని గిరిజన, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న దివ్యాంగులకు సదరం సేవలను మరింత చేరువ చేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న సదరం ధృవీకరణ పత్రాల దరఖాస్తులను వేగంగా పరిష్కరించి, ప్రతి అర్హుడికి నిర్ణీత గడువులోగా ధృవీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల దివ్యాంగులు జిల్లా కేంద్రాలకు రావాల్సిన అవసరం లేకుండా మొబైల్ మెడికల్ బృందాల ద్వారా మండల స్థాయిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీఎం రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు అవసరం

* **ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు ఎంతో అవసరమని ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మారావు నగర్ లోని ఆర్ ఎస్ కె హైస్కూల్ ఆవరణ లో మల్లారెడ్డి హాస్పటల్ సౌజన్యం తో, లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కంటి,దంత ,స్త్రీల సంబంధిత, పిల్లల వైద్యులు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం మొదట్లో సీజనల్ వ్యాధులు ప్రభాలే ప్రమాదం ఉందని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం మన బాధ్యత అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం తల్లిదండ్రులకు,వృద్ధులకు, కాలనీ వాసులకు, ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ప్రత్యేక విభాగం ఈసిజి, పంటికి సంబందించిన .అధునాతన పరికరాలతో పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్యం పొందారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆంజనేయులు , రవి కుమార్, కిషోర్, వినోద్, బాషా, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్ ఉల్లంఘనలకు బ్రేక్..!

* **'అరైవ్ అలైవ్' స్పెషల్ డ్రైవ్‌లో ఎస్పీ సంకీర్త్, ఆర్టీవో తనిఖీలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రత్యేక డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన తనిఖీల్లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా రవాణా శాఖ అధికారి బరగడి శ్రీనివాస్ స్వయంగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించగా, మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలను గుర్తించి వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యాన్ని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ సంకీర్త్, ఆర్టీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు మైనర్లు వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీటుబెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, రాంగ్ రూట్ లో ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, వేగ పరిమితులను మించకుండా ప్రయాణించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి నిర్లక్ష్యాలే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు, మోటారు వాహనాల తనిఖీ అధికారులు (ఎంవీఐలు), ఆర్టీవో, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయ పునః నిర్మాణానికి రూ 50 ,116 విరాళం

* **దాతలను ఆశీర్వదించిన అర్చకులు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ , లయన్స్ డిస్టిక్ చైర్మన్ , జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ట్రెజరర్ , సామాజిక , సేవా కార్యక్రమాలలో యాక్టివ్ గా పని చేస్తున్న పల్లపోతు శ్రీనివాస్ (వాసు) సతీమణి కవితా లక్ష్మి జన్మదిన సందర్భంగా పట్టణం లో భజన మందిర ప్రాంగణంలోగల శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వర స్వామి శివాలయ పునః నిర్మాణానికి పల్లపోతు శ్రీనివాస్ కవిత లక్ష్మి దంపతులు 50వేల 116 రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారి దాతృత్వాన్ని అభినందిస్తూ , స్వామివారి కరుణాకటాక్షాలు వారి కుటుంబ సభ్యులపైన ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు . అనంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో సత్యభామ , పల్లపోతు ప్రసాద్ , లగడపాటి రమేష్ , శ్రీనివాస్ రెడ్డి , నిరంజన్ , శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

* **ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 5 నుంచి 6 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలో 60 వేల మొక్కలు నాటే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి - రవికుమార్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల -వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారికి గంగ బోనం సమర్పించిన ముదిరాజు కులస్తులు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం శ్రీ ఆందోల్ మైసమ్మ 21వ బోనాల మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ముదిరాజ్ కులస్తులు గంగ బోనం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సోప్పరి మల్లేష్, ప్రదాన కార్యదర్శి దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గుండ్ల అనిల్, డైరెక్టర్లు పెరుమాండ్ల మహేష్, బండారు లింగస్వామి, దేప రాజీవ, గుండ్ల చంద్రశేఖర్, సంఘ సభ్యులు గుండ్ల మహేష్, బండారు మల్లేష్, బండారు రఘుపతి, గుండ్ల నరసింహ, దేప మహేష్, బండారు నరసింహ, గుండ్ల జంగయ్య, బండారు పోన్నయ్య, గుండ్ల అశోక్, దేప మల్లేష్, పేరుమండ్ల సురేష్, గుండ్ల లింగస్వామి, సొప్పరి గణేష్, మల్లేష్, సొప్పరి శివ, నూకల మహేష్, బడే రాజు, అప్పిస్ బాణు, దేప అరుణ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ని కలిసిన మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: నూతనంగా మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బచ్చు సంగమేశ్వర్ శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు, జర్నలిస్టుల సంక్షేమానికి చేపట్టనున్న కార్యక్రమాలపై వారు స్వల్పంగా చర్చించారు. అనంతరం బచ్చు సంగమేశ్వర్‌కు మైనంపల్లి హనుమంతరావు అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఎల్లవేళలా జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొందుల నాగరాజు, రహమత్, శ్రీహరి గౌడ్, కార్తీక్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సుపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి గుర్తింపు పొందిన డాక్టర్ చంద్రశేఖర్ ను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్‌ని జిల్లా సీనియర్ జర్నలిస్టులు ఘనంగా శాలువాతో సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో కూడా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జర్నలిస్టులు పల్లె శ్రీనివాస్ గౌడ్,హనుమాండ్ల రామకృష్ణ రెడ్డి,అంబాల కుమార్,తక్కళ్ళపల్లి శ్రీనువాస్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, బాబూరావు పాల్గొని డాక్టర్ చంద్రశేఖర్‌ను అభినందించారు.

# హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందాకు ఘన స్వాగతం



జనగామ, ప్రజాస్ఫూర్తి : హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పుష్పగుచ్ఛం అందించి ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది హైకోర్టు న్యాయమూర్తికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ, రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు పాల్గొని న్యాయమూర్తికి స్వాగతం పలికారు.

## హైదర్ నగర్ లో అతిపెద్ద ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభించిన ది చెన్నై షాపింగ్ మాల్



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి): కూకట్ పల్లి హైదర్ నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ లో ది చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద ఎగ్జిబిషన్ సేల్ ను సినీనటి అనసూయ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం నుండి తొమ్మిదవ తేదీ వరకు ఈ మెగా ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఈ మెగా సెల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ లేటెస్ట్ కలెక్షన్స్ పైన ప్రత్యేకమైన ఆఫర్స్ పెడుతూ వినియోగదారులకు సరసమైన ధరలకే ఈ అవకాశాన్ని అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ తొమ్మిది రోజుల్లో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంకట్ రెడ్డి,కృష్ణారావు,చెన్నై షాపింగ్ మాల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఎదురొడ్డి పోరాడుదాం

* ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు కార్మికులకు పిలుపు




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హోటల్లో జరిగిన ఏఐటియుసి జిల్లా మూడవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో ఐదు వేల సభ్యత్వాలతో బలమైన యూనియన్ గా జిల్లాలోకార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న అనేక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. 8 గంటల పని విధానం రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రేవంత్ రెడ్డి కార్మికుల సమస్యల మీద ఎటువంటి నిర్ణయాలు తీసుకోవట్లేదని వేతనాలు పెంచడం లేదన్నారు. ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, చామల అశోక్, కుమార్, దంతాల రాంబాబు బూర వెంకటేశ్వర్లు,గుగులోతు రాజారామ్, తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, స్వప్న కవిత గోపమ్మ తదితర కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెరటి తోటల పెంపకం పై అవగాహన




గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులు మరియు గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాన్ని వినియోగించుకొని పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా, పోషక విలువలు అధికంగా ఉన్న, సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజూ పొందవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయల కొనుగోలు ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నెల తయారీ, సరైన విత్తనాల దూరం, నీటి యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు నివారణ మరియు సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను వివరించారు. అదనంగా, కిచెన్ గార్డెన్‌కు అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కే.వి.కే గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు.

# మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

* రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా కుటుంబాల అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా, నల్గొండ, తిప్పర్తి మండలాలలో వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా నల్గొండ మండలం, చిన్న సూరారం గ్రామ హమ్లెట్ గ్రామమైన పావురాల గూడెంలో కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పిడబ్ల్యుడి రోడ్డును మంత్రి ప్రారంభించారు. చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో గ్రామస్తులతో మాట్లాడారు మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి సాధికారత సాధించేలా ప్రభుత్వం తరఫున మహిళా సంఘాలతో రైస్ మిల్లులు ,గోదాములు ,ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలు చిన్నచిన్న వ్యాపారాలతో పాటు, రైస్ మిల్లులు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 15 న చిన్న సూరారం గ్రామ మహిళా సంఘాలకు 3 కోట్ల రూపాయలు, పెద్ద సూరారం గ్రామ సంఘాలకు రెండున్నర కోట్లు, చందనపల్లి గ్రామ మహిళా సంఘాలకు కోటి 50 లక్షల రూపాయల రుణాల చెక్కులను అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు.మహిళా సంఘాలకు గరిష్టంగా బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు.మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. నల్గొండ, కనగల్, తిప్పర్తి మండలాలలో మహిళా సంఘాల చేత రైస్ మిల్లులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇకపై తాను గ్రామాలలో నిరంతరం పర్యటిస్తానని, వారానికి ఒకరోజు గ్రామాలు తిరుగుతానని, ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్, పంచాయతి రాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, తహసిల్దార్ ఎంపీడీవో అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

## సదరం–యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి

* జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.సదరం-యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌలిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి వరం

* ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): తల్లి తన బిడ్డకు ఇవ్వగల తొలి, అత్యంత విలువైన కానుక పుట్టిన వెంటనే ముర్రు పాలు (కొలస్ట్రం) ఇవ్వడమేనని రాహుల్ శర్మ అన్నారు. ఐడీఓసీ కార్యాలయంలో శనివారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది "సుస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు - ఫలితాలను ఇచ్చే చర్యలను మరింత బలోపేతం చేయడం" అనే అంశంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువును పలు వ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా, తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అంగన్‌వాడీ, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలనే అందించడం, అనంతరం వయస్సుకు తగిన పోషకాహారాన్ని ప్రారంభించడం వంటి అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, డీపీఆర్ఓ శ్రీనివాస్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల పేరుతో ఘరానా మోసం

* బాధితుల నుండి రూ.52 కోట్లు వసూళు
* కేసును ఛేదించిన లక్ష్మీదేవిపల్లి పోలీసులు
* నిందితుడి అరెస్ట్... 35 వాహనాలు సీజ్: డీఎస్పీ ఆదినారాయణ



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కాంట్రాక్టు పనుల్లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయంటూ పలువురిని నమ్మించి బాధితుల వద్ద నుంచి సుమారు రూ.52 కోట్ల మేర వసూళుచేసి మోసం చేసిన విషయమై వచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి మండల పోలీసులు విచారణ చేపట్టి నిందితుడిని అరెస్టు చేసినట్లు జిల్లా డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. శనివారం లక్ష్మీదేవి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడిని హాజరుపర్చడంతోపాటు కేసు పూర్వాపరాలను డీఎస్పీ వివరించారు. బరపటి శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు విచారణ చేపట్టి కేసును ఛేదించినట్లు తెలిపారు. బేతంపూడి భరత్ కుమార్ అనే వ్యక్తి భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి పెట్టుబడుల పేరుతో సుమారు రూ.52 కోట్ల డబ్బులు సేకరించినట్లు చెప్పారు. నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. బీకే నాయుడు అండ్ కో, రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగించాడని వెల్లడించారు. సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకువచ్చామన్నారు. నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్ కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, సంబంధిత పత్రాలను పరిశీలించడంతోపాటు మరికొంతమంది బాధితులను గుర్తిస్తున్నామని చెప్పారు. అధిక లాభాలు వస్తాయని, తక్కువ సమయంలో పెట్టుబడికి రెట్టింపు, భారీ రాబడులు వస్తాయని చెప్పే వ్యక్తులు, సంస్థలను గుడ్డిగా నమ్మి డబ్బులు పెట్టవద్దని ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ ప్రజలకు సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా, మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి ఆర్థిక నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, లక్ష్మీదేవిపల్లి పోలీస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : రామన్నపేట ప్రాజెక్టు పరిధిలోని అక్కంపల్లిగ్రామంలో శనివారం అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ వెంకటరమణ మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను ఇంకా ముర్రుపాలు ఎలా పట్టించాలని మొదటి వ్యాక్సిన్ పట్ల ఆమె అవగాహన కల్పించారు అదేవిధంగా ముర్రుపాల వలన కలిగే రోగ నిరోధక శక్తి గురించి సిడిపిఓ వివరించారు ఇంకా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి పారిజాత గ్రామ సెక్రెటరీ చంద్రమౌళి సెక్టార్ అంగన్వాడి టీచర్ మంజుల వివిధ గ్రామాల టీచర్లు రాపోలు సునీత బాల విజయ పుణ్యవతి కలమ్మ నాగమణి తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంథాలయంలో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ జాబ్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఇంపార్టెంట్ వాటిని నోట్స్ రాసుకోవడం కోసం వారికి నోటు పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సమక్షంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ ఇంపార్టెంట్ వాటిని స్పీడ్ నోట్స్ రాసుకొని వాటిని పదేపదే చదవటం వల్ల ఈజీగా గుర్తుంటుందని ఆయన ఆయన అంటూ , సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ప్రతినిధి కట్ట సతీష్ సేవా గుణాన్ని ఆయన అభినందించారు . అనంతరం సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ప్రతినిధి కట్టా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పృధ్వి నాయక్ , వీరప్రసాద్ , గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

* సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఉపాధి హామీ పథకంలో ప్రారంభమైన దగ్గరనుంచి పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటూ, వారిని రెగ్యులర్ చేయకపోవడం, పనికి తగ్గ వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వానికి గౌరవం తీసుక రావడం తో పాటు పేద ప్రజలకు కూడా పని దినాలు కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే వారితో చర్చించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హైవేలపై అక్రమ పార్కింగ్‌కు కఠిన చర్యలు

* మహబూబాబాద్ జిల్లా డీటీవో శంకర్ నాయక్ హెచ్చరిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి (డీటీవో) శంకర్ నాయక్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, మహబూబాబాద్ జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారుల వెంట రోడ్డు భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారుల వెంట ఉన్న డాబాలు, హోటళ్లు, విశ్రాంతి కేంద్రాల వద్ద లారీలు, బస్సులు, ట్రాక్టర్లు తదితర భారీ వాహనాలను రాత్రి వేళల్లో నిర్లక్ష్యంగా నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా రహదారి పక్కన నిలిపిన వాహనాలకు వెనుక భాగంలో రెడ్ రిఫ్లెక్టర్లు, పార్కింగ్ లైట్లు,హెచ్చరిక త్రిభుజాలు లేకపోవడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు.డ్రైవర్లు, వాహన యజమానులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# మొగుళ్లపల్లి ఎంజేపీలో సీట్ల కేటాయింపుపై ఏబీవీపీ నిరసన

*** ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల తీరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సీట్ల కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ, బ్యాక్‌లాగ్ సీట్లను ప్రవేశ పరీక్ష ఆధారంగా భర్తీ చేయకుండా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే సీట్లు కేటాయిస్తున్నామని ప్రిన్సిపాల్ చెప్పడం ఆశ్చర్యకరమన్నారు. విద్యార్థులకు పారదర్శకంగా ప్రవేశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. సమస్యపై వివరణ కోరేందుకు పోలీసుల సమక్షంలో ప్రిన్సిపాల్‌ను కలిసిన సమయంలో తమతో ప్రిన్సిపాల్, కొందరు ఉపాధ్యాయులు వాగ్వాదానికి దిగారని, వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. విద్యార్థి సమస్యలను ప్రస్తావించిన వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. పాఠశాలలో సీట్ల కేటాయింపు ప్రక్రియతో పాటు కాస్మోటిక్, ఇతర నిధుల వినియోగంపై స్వతంత్ర విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని, ఘటనపై బాధ్యులైన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశేష్, అభిరామ్, కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులకు సీఎం క్షమాపణ చెప్పాలంటూ బీజేవైఎం నిరసన..

*** దిష్టిబొమ్మ దహనయత్నం, నాయకుల అరెస్ట్.**



జనగామ, ప్రజాస్ఫూర్తి: ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్స్‌గా వ్యాఖ్యానించారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు యత్నించారు. .పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పలువురు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో చౌరస్తా ప్రాంతంలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో రాజమహేంద్ర నాయక్, బెన్షాలోమ్తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 15న జరిగే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, కలెక్టరేట్ పరిసరాల్లో పారిశుద్ధ్యం, వివిధ శాఖల స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య శిబిరం, నిరంతర విద్యుత్ సరఫరా, అగ్నిమాపక ఏర్పాట్లు, తాగునీరు, స్టేజ్ అలంకరణ, బ్యారికేడ్లు, పోలీసు బందోబస్తు, గౌరవ వందనం తదితర ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, రవి కిరణ్, చినకోట్యా నాయక్,శ్రీనివాస్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణం శివారులోని పుష్పాల వాగు బ్రిడ్జి వద్ద శనివారం స్కూల్ బస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం చోటు చేసుకుంది. మెదక్ పట్టణంలోని డాన్ బాస్కో స్కూల్ విద్యార్థులు బస్సులో శివ్వాయిపల్లి, గుట్టకిందిపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రతి నిత్యం స్కూల్ బస్సులో వస్తుంటారు. ఎప్పటిలాగే స్కూల్‌కు వచ్చిన విద్యార్థులను బస్సులో తిరిగి తీసుకు వెళ్తున్న క్రమంలో పట్టణ శివారులోని పుష్పాల వాగు పై నిర్మించిన బ్రిడ్జి వద్ద గత వర్షాకాలంలో మట్టి కొట్టుకు పోవడం మరమత్తులు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మట్టి మెత్తగా కావడంతో దానిపై వెళ్తున్న బస్సు పక్కకు ఒరిగింది. ప్రమాదాన్ని ముందుగానే గమనించిన డ్రైవర్ అక్కడే బస్సును నిలిపి వేసి అందులో ఉన్న విద్యార్థులను కిందకు దింపేశారు. విద్యార్థులకు ఇలాంటి ప్రమాదం జరగకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# సక్రమంగా పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

*** బదనకల్ గ్రామంలో సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో అవగాహన**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సక్రమంగా పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ నరేష్ కోరారు. శనివారం ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, అర్హతలు, నియమ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. విబిజి రామ్ జీ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ నరేష్ కోరారు. బోర్ రీఛార్జ్, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవడానికి ఈ పథకంలో అవకాశం ఉందన్నారు. ఇంటి పన్ను, నల్లా పన్ను సక్రమంగా చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవ్య, 8వ వార్డు సభ్యుడు వెంకట్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాల కేసులో ముగ్గురు అరెస్ట్



జనగామ, ప్రజాస్ఫూర్తి : గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయించి, ఆ ఆధారంగా అక్రమ గర్భస్రావం నిర్వహించిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, మేడ్చల్ జిల్లా పెర్జాదిగూడకు చెందిన అంబాల శ్రావణి ఐదు నెలల గర్భవతిగా ఉండగా, ఆమె తల్లి మల్కాపురం శోభ కోలుకొండకు చెందిన ఆర్ఎంపీ రచ్చ శ్రావణ్ కుమార్‌ను సంప్రదించింది. అతడి ద్వారా హనుమకొండలో స్కానింగ్ చేయించగా గర్భంలో ఆడ శిశువు ఉందని తెలిసింది. అనంతరం జనగామకు చెందిన ప్రైవేట్ ఏఎన్ఎం అనసూర్య వద్ద అక్రమంగా గర్భస్రావం చేయించినట్లు పోలీసులు తెలిపారు. గర్భస్రావం అనంతరం శ్రావణి ఆరోగ్యం విషమించడంతో జనగామ ,హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించగా, చివరకు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జూలై 25న మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, రచ్చ శ్రావణ్ కుమార్, గుండె అనసూర్య, మల్కాపురం శోభలను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయించడం, తెలియజేయడం, ఆ ఆధారంగా గర్భస్రావాలు చేయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కేసును ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు రతీష్,భరత్ తోపాటు పోలీసు సిబ్బంది ఛేదించారు. కేసును ఛేదించిన బృందాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# దళిత క్రైస్తవులకు ఆగస్టు 10వ తేదీ "నల్ల దినం"



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ కేంద్రం నందు తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ చైర్మన్ రెవ. డా. శాంసన్ మామిడి, రెవ. బి. జోవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ దేశంలోని రిజర్వేషన్ మరియు సంక్షేమ వ్యవస్థలో మత వివక్షకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ భారతదేశంలోని దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలు ఆగస్టు 10వ తేదీని "నల్ల దినం"గా పాటించాలని ఆ రోజు ఉ. 10:30 గంటలకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు క్రైస్తవులు పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగించాలని పిలుపునిస్తూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ఆగస్టు 10న , భారతదేశపు మొదటి రాష్ట్రపతి డా.రాజేంద్ర ప్రసాద్, రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుపై సంతకం చేశారనీ ఈ ఉత్తర్వు ప్రకారం, మొదట్లో హిందూ మతాన్ని ఆచరించే వ్యక్తులను మాత్రమే షెడ్యూల్ కుల (SC) సభ్యులుగా గుర్తించవచ్చని పేర్కొనబడిందనీ. తదనంతర సవరణలలో సిక్కులను (1956లో) మరియు బౌద్ధులను (1990లో) చేర్చినప్పటికీ, క్రైస్తవ మరియు ఇస్లాం మతాలలోకి మారిన నిమ్న కులాల వారిని షెడ్యూల్డ్ కుల హోదా నుండి మినహాయించడం కొనసాగిందనీ. దీనివల్ల దళిత క్రైస్తవులకు వారికి విద్య మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో చట్టబద్ధమైన కోటాలు అందకుండా పోయాయనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డైనమినేషన్ బేధం లేకుండా క్రైస్తవులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రభుత్వ అధికారులకు శాంతియుతంగా వినతిపత్రాలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ.డా. జలగం జేమ్స్, సీనియర్ పాస్టర్ రెవ. గుంటూరు బాబురావు, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ గండమళ్ళ ప్రేమ్ కుమార్, పాస్టర్ పెరుమాళ్ళ ప్రసన్న కుమార్, రెవ. తడంకి కిరణ్ బాబు, రెవ. పుల్లూరు బోయాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

*** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లాలోని చెరువులు, సరస్సులు, నదీ తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల వద్ద ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పన, అందుబాటులో ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు.అనంతరం కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు లేక్, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనురు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, టీజీటిడీసీ, సీపీఎస్ఏ ప్రతినిధులు ఎన్. రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, స్మిత, హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐక్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# రేగా ఆదరణ చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎదుగుదలను చూసి తట్టుకోలేక ఆయనపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడియా సత్యనారాయణ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు కేసులతో భయపెట్టాలని ఇది ప్రజాస్వామ్యంలో దుర్మార్గమైన చర్య తీవ్రంగా ఖండిస్తూ , అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హితువు పలికారు . లేనిపక్షంలో ప్రజల మద్దతుతో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు .

# నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కరంచంద్ ఆదేశాల ప్రకారం, మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో కురవి మండలంలోని లింగ్య తండా(బలపాల) గ్రామంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్,టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది.ముగ్గురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి, (11) లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని (1200) లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేయడం జరిగింది.మాలోతు స్వప్న జాటోతు సునీత,జాటోత్ కమల వీరిని కురవి తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. గతంలో పలుమార్లు సారాయి రవాణా చేస్తూ పట్టుబడి మరలా సారాయి తయారు చేసి,రవాణా చేస్తూపట్టుబడినటువంటి కురవి మండలం జగ్య తండా కు చెందినటువంటి బాదావత్ జయేందర్ ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అతనికి 14రోజుల రిమాండ్ విధించడం జరిగింది.ఇట్టి దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు అశోక్ కుమార్, కిరీటి, ట్రైనీ ఎక్సైజ్ ఎస్సై నాగమృత, హెడ్ కానిస్టేబుల్ చలపతి , కానిస్టేబుల్ లు లాలు,వెంకటేశ్వర్లు , గోపి, బలరాం, రియాజ్ పాల్గొన్నారు.

# రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ కమిటీ సభ్యుడిగా ఆవుల యుగంధర్ నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌లో ఎంతో అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయి యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా నియామకం అయిన ఆవుల యుగంధర్ యాదవ్‌ను శాలువతో సత్కరించిన సీనియర్ జర్నలిస్ట్ లు.పల్లె శ్రీనివాస్ గౌడ్,హనుమండ్ల రామకృష్ణ రెడ్డి, అంబాల కుమార్ , తక్కళ్ళపల్లి శ్రీనువాస్ , ఎస్ఎస్సి పీడబ్ల్యు ఆఫీసు సూపర్డెంట్ రాజు,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,బాబూరావు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును సందర్శించిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ సురేపల్లి నంద



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ హై కోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద శనివారం జిల్లా కోర్టును సందర్శించి కోర్టు పనితీరు,మౌలిక సదుపాయాలు, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ బండా దయాకర్ రెడ్డి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జస్టిస్ సురేపల్లి నంద మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు వేగంగా, సమర్థవంతమైన న్యాయసేవలు అందించాలని సూచించారు. జిల్లా కోర్టుకు అవసరమైన అభివృద్ధి పనులు లేదా ఇతర అవసరాలు ఉంటే బార్ అసోసియేషన్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం కోర్టు ఆవరణతోపాటు చంపక్ హిల్స్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న జిల్లా కోర్టు భవన పనులను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మరియు సెషన్స్ జడ్జి బి. ప్రతిమ, తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు సహోదర్ రెడ్డి, జనగామ ప్రిన్సిపల్ కోర్టు జడ్జి, అడిషనల్ కోర్టు జడ్జి, స్టేషన్ ఘన్‌పూర్ కోర్టు జడ్జి,బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా నూతన జిఎంకు ఘన సన్మానం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: కొత్తగూడెం ఏరియా నూతన జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ నూతన జిఎం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు . అనంతరం జిఎం టీబీజీకేఎస్ నాయకులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు, బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ ,గిన్నారపు మహేందర్, మాదాసు ఈశ్వరరావు ,ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు భారీ ధర్నా




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం ఐఎన్ టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని పి వి కే 5 ఇంక్లైన్, వికే కోల్ మైన్స్, డిపార్ట్మెంట్లైన ఆర్.సి.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్,ఎస్.ఎన్.పి.సి, ఏరియా స్టోర్స్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, జీవిటీసి, సివిల్ డిపార్ట్మెంట్, డిస్పెన్సరీ, ఉద్యోగులతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ నందు భారీ ధర్నా నిర్వహించారు., ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 4 నుండి 11 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాక్ ల వేలంలో మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణి సంస్థకు కేటాయించాలని అయన డిమాండ్ చేశారు . అనంతరం జిఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సకినాల సమ్మయ్య , కొమరయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, జీదుల రాజేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, మేంగాని అశోక్, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి,.శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే తన లక్ష్యం

* బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శనివారం గాజుల రామారం డివిజన్ పెద్దమ్మ నగర్ బస్తీ (1.12 కోట్ల రూపాయలు), అయ్యప్ప కాలనీ (90 లక్షల రూపాయలు) లలో సీసీ రోడ్ల నిర్మాణానికై నిధులు మంజూరైన సందర్భంగా ఆయా బస్తీలు, కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే కి కాలనీ వాసులు గజమాల, డప్పుల దరువుల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ బస్తీలో ఇప్పటికే భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్, వీధి దీపాల వంటి మౌళిక వసతుల సదుపాయాలతో అభివృద్ధి పరిచామని, అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పసుకు కూడా ప్రారంభించి పెద్దమ్మ నగర్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ కళ్యాణ్, జలమండలి డీజిఎం రవి నాయక్, మేనేజర్ రమ్య భారతి, పెద్దమ్మ నగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ డి.నవీన్, జనరల్ సెక్రటరీ రమేష్, వైస్ ప్రెసిడెంట్ మనోహర్, కోశాధికారి ఆరిఫ్, పరశురాం, జాయింట్ సెక్రటరీ జీ.శ్రీనివాస్,సంక్షేమ సంఘం సభ్యులు గోపాల్ అలాగే స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, నాయకులు, మహిళా నాయకురాల్లు రాధా భాయి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీ అనూహ్య బదిలీ

* మెటా ఇండియా హెడ్‌పై కేసే కారణమని ప్రచారం



హైదరాబాద్: హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీ అరవింద్‌బాబును ప్రభుత్వం అనూహ్యంగా బదిలీ చేసింది. ఆయన్ని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా మెటా ఇండియా హెడ్‌పై నగర సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన నేపథ్యంలో డీసీపీ ఆకస్మిక బదిలీ చర్చనీయాంశంగా మారింది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఇటీవల దిల్లీలో భారీఎత్తున నిరసనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. చివరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ ఆందోళనల నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఫొటో, వీడియోలు మార్ఫింగ్ చేసిన రీల్స్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారాయి. ఆయా పోస్టులు విద్వేషాలను రెచ్చగొట్టేలా.. తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేలా.. శత్రుత్వం పెంచేలా.. దేశభద్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయంటూ భాజపా సామాజిక మాధ్యమ విభాగం నాయకులు గత నెల 29న నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కేజీబీవీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను

# తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : విద్యార్థినులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు. శనివారం మోత్కూర్‌లోని కేజీబీవీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ... విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, విద్యాబోధన తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కళాశాలలోని స్టోర్ రూమ్‌ను, విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజన నాణ్యత, వసతులపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, భోజనం, వసతులు, ఇతర సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం మోత్కూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పట్టణంలో తాగునీటి సరఫరా పరిస్థితి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మోత్కూర్ పెద్ద చెరువు కట్ట మరమ్మతుల కారణంగా మిషన్ భగీరథ నీరు రాకపోవడం పై ఆరా తీయగా గ్రిడ్ పైప్ లైన్ స్వల్పంగా దెబ్బతిన్న నేపథ్యంలో పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి చేయించడంతో ప్రస్తుతం నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. తాగునీటి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు

* మెనూ అమలు, విద్యా ప్రమాణాలపై డీటీవో నాగసాగర్ ఆరా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): జిల్లాలోని గిరిజన సంక్షేమ విద్యాసంస్థల పనితీరును జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గొల్లబుద్దారం, మహాముత్తారం ఎస్టీ బాలుర వసతి గృహాలతో పాటు పెగడపల్లి, ముక్కునూరు ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. హాస్టళ్లలో భోజన నాణ్యత, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు, వసతి గృహాల నిర్వహణ, తరగతుల బోధన విధానంపై ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని నాగసాగర్ సూచించారు. తనిఖీల సమయంలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జలపాతాలకు జలకల ఏమండీ పెరిగిన పర్యాటకుల తాకిడి

* భద్రతా చర్యలు చేపట్టిన పోలీసు అటవిశాఖలు



ఆదిలాబాద్ , ప్రజాస్ఫూర్తి: జిల్లా వ్యాప్తంగా ఎన్నో రోజులుగా వర్షాలు లేక కుంటలు, చెరువులు, జలపాతాలు నీరు లేక వెలవెలబోయాయి. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో జూన్, జూలై చివరి వరకు నైరుతి రుతుపవనాల జాడ లేకపోవడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.అయితే జూలై చివరి వారంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు ప్రారంభం కావడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. అదే సమయంలో ఆదిలాబాద్ జిల్లా జలపాతాలకు జలకళ సంతరించుకుంది.ముఖ్యంగా తెలంగాణ నయాగరాగా పేరొందిన కుంటాల జలపాతం, పొచ్చెర జలపాతం, గాయత్రి కనకాయి జలపాతాలు జలసిరితో పలవళ్ళు తొక్కుతున్నాయి. దాంతోపర్యాటకులు జలపాతాల అందాలను తిలకించేందుకు జలపాతాల బాట పట్టారు. పరవళ్ళు తొక్కుతున్న జలపాతాల హోరు, చుట్టూ పచ్చని అడవి ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. జలపాతాల అందాలను వీక్షించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు.అయితే వర్షాల కారణంగా జలపాతాల వద్ద నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు పోలీసు, అటవి శాఖల అధికారులు జలపాతాల ప్రవాహాల దగ్గరికి వెళ్ళకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# హైదర్ నగర్ లో ఫ్రెండ్స్ డే వేడుకల్లో క్రీడా సందడి

* హోరాహోరీ పోటీలు – స్నేహస్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన యువత

శేరిలింగం పల్లి, ప్రజాస్ఫూర్తి : అంతర్జాతీయ ఫ్రెండ్స్ డే సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలు క్రీడా ఉత్సాహం, స్నేహస్ఫూర్తి, పోటీతత్వానికి అద్దం పట్టాయి. ఉదయం నుంచే బ్యాడ్మింటన్ కోర్టు సందడిగా మారగా, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుతూ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో ప్రేక్షకులను అలరించారు. ఫ్రెండ్స్ డే ప్రత్యేకతను పురస్కరించుకుని నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టు గెలుపే లక్ష్యంగా పోరాడింది. వేగవంతమైన స్మాష్‌లు, చురుకైన రక్షణాత్మక ఆట, అద్భుత సమన్వయంతో మ్యాచ్‌లు సాగడంతో ప్రేక్షకులు హర్షధ్వానాలతో క్రీడాకారులను ప్రోత్సహించారు. ప్రతి మ్యాచ్‌లోనూ పోటీ తీవ్రంగా సాగి చివరి పాయింట్ వరకు ఉత్కంఠ కొనసాగింది. ప్రథమ బహుమతి నరహరి - నరేష్ జోడీ, ద్వితీయ బహుమతి విష్ణు యాదవ్ - అజయ్ చింతల జోడీ, తృతీయ బహుమతి సురేందర్ అండ్ టీం చతుర్థ బహుమతి చందు - బ్రహ్మారెడ్డి జోడీ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగాయి. అద్భుత సమన్వయం, వేగవంతమైన ఆటతీరు, వ్యూహాత్మక షాట్‌లతో ప్రత్యర్థులను మట్టికరిపించిన నరహరి-నరేష్ జోడీ విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో నిలిచిన విష్ణు యాదవ్-అజయ్ చింతల జోడీ కూడా అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. సురేందర్ అండ్ టీం, చందు-బ్రహ్మారెడ్డి జోడీలు కూడా పోటీతత్వాన్ని చాటుతూ వరుసగా తృతీయ, చతుర్థ స్థానాలు సాధించాయి. స్నేహస్ఫూర్తి - ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడలే మార్గం ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఫ్రెండ్స్ డేను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, క్రీడల ద్వారా స్నేహాన్ని మరింత బలపరిచే ప్రయత్నంగా ఈ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు. స్నేహం, ఐక్యత, క్రీడాస్ఫూర్తి ఒకే వేదికపై కలిసిన ఈ ఫ్రెండ్స్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ హైదర్‌నగర్ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పాల్గొన్న వారందరికీ మధుర జ్ఞాపకాలను మిగిల్చింది

# గోరింటాకు శుభానికి, సౌభాగ్యానికి ప్రతీక

* ఠాగూర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ బండారు సాయికుమార్



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : గోరింటాకు శుభానికి, సౌభాగ్యానికి ప్రతీక అని ఠాగూర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ బండారు సాయికుమార్ అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గల ఠాగూర్స్ హై స్కూల్ లో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయికుమార్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది మన సంప్రదాయాల్లో ఒక ప్రత్యేకమైన ఆచారం ఉందన్నారు. వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది అందం, సంప్రదాయానికి మాత్రమే పరిమితం కాదని, ఆరోగ్య పరంగా కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయన్నారు. గోరింటాకులోని సహజ గుణాలు చర్మ సంరక్షణకు, గోళ్ల ఆరోగ్యానికి తోడ్పడతాయన్నారు. వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో గోరింటాకు కొంత ఉపయోగపడుతుందన్నారు. చేతులకు, పాదాలకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల చల్లదనం కలగడంతో పాటు మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకులు ఇక్కుర్తి నారాయణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కుప్ప కూలిన ఇల్లుని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం మొరాయిపల్లె గ్రామంలో భారీ వర్షానికి మహమ్మద్ లాల్ ఇల్లు కుప్పకూలింది. కూలిన ఇల్లును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల రాజు శనివారం సందర్శించి, బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితుల పరిస్థితి ని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి తెలియజేయగా వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటమాంటే వెంటనే బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయమని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిరుదొడ్డి భాను, బద్దిపడిగే మహేష్, శంకర్, రాజానర్సు, మోర్రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో భక్తి భావం నెలకొనాలన్నా వేదపండితుల మార్గదర్శనం అవసరం

* ప్రభుత్వ విప్, దోర్నకల్ శాసన సభ్యులు రాంచంద్రు నాయక్

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : సమాజంలో భక్తి భావం నెలకొనాలన్నా వేదపండితుల మార్గదర్శనం అవసరం" అని ప్రభుత్వ విప్, దోర్నకల్ శాసన సభ్యులు రాంచంద్రు నాయక్ అన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన బోనాల పండుగ చెక్కు పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, దోర్నకల్ శాసన సభ్యులు రాంచంద్రు నాయక్ , మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ , మంత్రి సత్యనారాయణ లు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శ్రీ మాణిక్యేశ్వరి మాత ను దర్శించుకున్నారు. ముందుగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. దేవస్థానం అధికారులు స్వామి వారి శేషవస్త్రం ప్రసాదం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజానికి వేదపాఠశాలలు చాలా ముఖ్యం. దేవాలయ వ్యవస్థ ముందుకు సాగాలన్నారు. కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంప్రదాయానికి బోనాల పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా హైదరాబాదులో బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు.




# గంగా గయా సంగం



- ఒకే టూర్‌లో గయ, అయోధ్య, కాశీ వంటి పుణ్యక్షేత్రాల సందర్శన..
- హైదరాబాద్ నుంచే ప్రారంభం

**ఉత్తర భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించాలనుకునే వారికి భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. "గంగా గయా సంగం యాత్ర" (Package Code: SHA57) పేరుతో ఒక ప్రత్యేక ఫ్లైట్ టూర్ ప్యాకేజీని ప్రకటించింది. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని ముఖ్యమైన ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలను కవర్ చేసేలా ఈ యాత్రను రూపొందించారు. గయ, వారణాసి, ప్రయాగ్‌రాజ్, అయోధ్య, లక్నో, నైమిశారణ్యం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం ఉంటుంది. మొత్తం ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల పాటు ఈ యాత్ర సాగనుంది.**



**ప్రయాణం సాగుతుందిలా..**

1. ఈ యాత్ర సెప్టెంబర్ 2న హైదరాబాద్ నుంచి ప్రారంభం కానుంది. విమానం హైదరాబాద్ నుంచి ఉదయం 11:55 గంటలకు బయలుదేరుతుంది. కోల్‌కతా మీదుగా సాయంత్రం 4:30కు గయకు చేరుకుని, అక్కడ దర్శనీయ ప్రదేశాలను సందర్శిస్తారు.
2. రెండో రోజు రోడ్డుమార్గంలో వారణాసి చేరుకుని, ఆలయ దర్శనంతో పాటు పవిత్ర స్నానం, గంగా హారతి తిలకించవచ్చు.
3. నాలుగో రోజు బౌద్ధ వారసత్వ ప్రదేశాల్లో ముఖ్యమైన సారనాథ్‌ను సందర్శిస్తారు.
4. ఐదోరోజు ప్రయాగ్‌రాజ్ సందర్శించిన అనంతరం అయోధ్యకు పయనమవుతారు.
5. ఆరో రోజు బాలరాముడిని దర్శించుకుని సమీపంలోని ముఖ్యమైన ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శిస్తారు. ఆ తర్వాత లక్నో బయల్దేరుతారు.
6. ఏడో రోజు పురాతన పుణ్యక్షేత్రమైన నైమిశారణ్యాన్ని సందర్శిస్తారు.
7. ఎనిమిదో రోజు అల్పాహారం తర్వాత హోటల్ నుంచి చెక్ అవుట్ చేసి లక్నోలోని బారా ఇమాంబారాను సందర్శిస్తారు. ఆ తర్వాత ఫ్లైట్‌లో లక్నో నుంచి రాత్రి 8:45 గంటలకు బయల్దేరుతారు. 10:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. అక్కడి నుంచి యాత్రికులు తమ ఇళ్లకు వెళ్లిపోతారు. దీంతో యాత్ర ముగుస్తుంది.
8. మొత్తంగా గయలో ఒక రాత్రి, వారణాసిలో మూడు రాత్రులు, అయోధ్యలో ఒక రాత్రి, లక్నోలో రెండు రాత్రుల బస ఉంటుంది.



**ప్యాకేజీలో కవర్ అయ్యేవి..**

ప్యాకేజీలో హైదరాబాద్–గయ , లక్నో–హైదరాబాద్ విమాన టిక్కెట్లు, 7 రాత్రుల హోటల్ వసతి, 7 బ్రేక్‌ఫాస్ట్‌లు, 7 డిన్నర్లు, ఒకసారి మధ్యాహ్న భోజనం అందిస్తారు. ఏసీ బస్సు సౌకర్యం, ప్రయాణ బీమా, ఒక టూర్ ఎస్కార్ట్ సౌకర్యాలు ఉంటాయి. ఆలయ ప్రవేశ రుసుములు, స్థానిక రవాణా ఛార్జీలు, లాండ్రీ వంటివి ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది.

**ప్యాకేజీ ధరలు..**

సింగిల్ ఆక్యుపెన్సీకి రూ.54,800 ఖర్చవుతుంది. అదే డబుల్ ఆక్యుపెన్సీకి రూ.41,000, ట్రిపుల్ ఆక్యుపెన్సీకి ఒక్కొక్కరికి రూ. 38,750గా నిర్ణయించారు.









# పేపర్ లీక్ బాధేంటో తెలుసు

తానూ నీట్ పేపర్ లీక్ బాధితురాలినేనని బాలీవుడ్ నటి, మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ తెలిపారు. నటి సోహా అలీ ఖాన్ పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేపర్ లీక్ వల్ల తనకు ఎదురైన అనుభవాలను ఈ అందగత్తె గుర్తు చేసుకున్నారు. 2015లో పేపర్ లీక్ వల్ల నీట్ పరీక్షను 45 రోజుల్లోనే రెండుసార్లు రాశాను. పేపర్ లీక్ ఘటన నా జీవితాన్నే తలకిందలు చేసింది. ఎంబీబీఎస్ చేయాలన్న కల కోసం ఇష్టమైన పెయింటింగ్, కూచిపూడిని వదులుకున్నా. ఏడాది పాటూ ఎంతో కష్టపడి నీట్‌కు ప్రిపేరయ్యా. ఇతర విద్యార్థులతో పోలిస్తే నేను ఎదుర్కొన్న కష్టం చిన్నదే. ప్రస్తుతం నీట్ లీకేజీల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆందోళనలు, ఒత్తిడి తెలుసు. ఇప్పటికీ పేపర్ లీక్‌లు జరగడం బాధాకరం అని చెప్పుకొచ్చారు.



## ఐస్‌క్రీం దొంగ.. కియారాకు ఫన్నీ విషెస్

కియారా అద్వానీ బర్త్‌డే సందర్భంగా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా వెరైటీగా విషెస్ చెప్పాడు. "నా ఐస్‌క్రీమ్‌లను దొంగతనం చేసే నువ్వే నా జీవితంలోని ప్రతి రోజును ఎంతో మధురంగా మారుస్తున్నావు. నా ప్రియమైన వ్యక్తికి హ్యాపీ బర్త్‌డే" అంటూ ఫన్నీగా సోషల్ మీడియా ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాడు. కియారా ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ ఫొటోలో పింక్ కలర్ డ్రెస్‌లో కియారా ఐస్‌క్రీమ్ తింటూ కనిపిస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రా పోస్ట్ చేసిన ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా 34 ఏళ్లు పూర్తి చేసుకొని 35వ వసంతంలోకి అడుగుపెట్టింది ఈ అమ్మడు. అయినా ఈ బ్యూటీ అందం మరింత రెట్టింపు అవుతుందంటూ నెటిజన్లతో పాటు అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం యశ్ టాక్సిక్‌లో కియారా హీరోయిన్ నటిస్తోంది. నాదియా అనే బోల్డ్ రోల్‌లో కనిపించబోతుంది.

## ఫస్ట్ టైమ్ ఐటెం సాంగ్‌లో

ఎప్పుడు ట్రెడిషనల్ పాత్రలకే పరిమితమైన మహానటి కీర్తి సురేష్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ ఓ స్పెషల్ సాంగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్యారడైజ్ మూవీలో నానితో కలిసి స్టెప్పులు వేయబోతుంది. డేట్స్ కుదరకపోగా మొదట రిజెక్ట్ చేయాలనుకుందట. నానితో ఉన్న ఫ్రెండ్‌షిప్ కారణంగా ఓకే చెప్పిందట. అయితే ఈ సాంగ్ కోసం కేవలం రెండు రోజులే డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ఇందుకు కోటి న్నర వరకు పారితోషికం అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇది తెలంగాణ శైలిలో సాగే ఫోక్ సాంగ్ అని సమాచారం. నాని, కీర్తి సురేష్‌లపై వచ్చే ఈ స్పెషల్ సాంగ్ సినిమాకు హైలైట్‌గా ఉంటుందని అంటున్నారు.



## క్రేజీ కళ్యాణం టీజర్ రిలీజ్

అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ టైమ్ పక్కా తెలంగాణ అమ్మాయిగా కనిపించబోతుంది. ఈ మలయాళ బ్యూటీ హీరోయిన్‌గా నటించిన క్రేజీ కళ్యాణం మూవీ టీజర్ శనివారం రిలీజైంది. తెలంగాణ నేపథ్యంలో ఈ టీజర్ ఆసక్తికరంగా సాగింది. తండ్రీ కూతుళ్లుగా సీనియర్ నరేష్, అనుపమ పరమేశ్వరన్‌లను పరిచయం చేస్తూ టీజర్ మొదలైంది. కూతురి పెళ్లి కోసం ఓ తండ్రి పడే ఆరాటం, పెళ్లిలో జరిగే గొడవలు, ఓ జంట ప్రేమకథతో ఆద్యంతం ఫన్నీగా ఉంది. తెలంగాణ యాసలో అనుపమ చెప్పిన 'ఓ మై గాడో'.. అనే డైలాగ్ ఆకట్టుకుంది. భద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం క్రేజీ కళ్యాణంతో పాటు తెలుగులో భోగి సినిమా చేస్తోంది అనుపమ. సంపత్ నంది దర్శకత్వంలో వస్తోన్న ఈ మూవీలో కందుల సులోచనరాణి అనే పాత్రలో కనిపించబోతుంది.



## ఓటీటీలోకి లెనిన్

లెనిన్ మూవీతో కెరీర్‌లో ఫస్ట్ హిట్టును అందుకున్నారు అక్కినేని హీరో అఖిల్, భాగ్యశ్రీ బోర్సే. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ లవ్‌స్టోరీగా తెరకెక్కిన ఈ మూవీ థియేటర్లలో వంద కోట్లకుపైగా వసూళ్లను దక్కించుకుంది. ఈ బ్లాక్‌బస్టర్ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ కన్ఫామ్ అయ్యింది. ఆగస్ట్ 7 నుంచి జీ5 ఓటీటీలో లెనిన్ స్ట్రీమింగ్ కాబోతుంది. హిట్టు టాక్ తెచ్చుకున్న లెనిన్ నెల రోజుల్లోనే ఓటీటీలోకి రానుండటం టాలీవుడ్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ మూవీ డిజిటల్ రైట్స్‌ను 19 కోట్లకు జీ5 ఓటీటీ కొనుగోలు చేసింది. ఈ మూవీని మురళీకృష్ణ అబ్బూరు దర్శకత్వం వహించగా సూర్యదేవర నాగ వంశీతో కలిసి హీరో నాగార్జున నిర్మించాడు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.